**కథ**

# అమ్మాయి మనసు

**పరంధామయ్యగారు కొంచెం మతిమరుపు మనిషి. కొంచెం అనేది ఆయన దృష్టిలో. మిగతావాళ్ళకి అది కొండంత. వేమన శతకంలో చెప్పినట్టు, 'కొండ అద్దమందు కొంచమై ఉండదా' అని. ఆయన తనకి మతిమరుపు లేదని, ఉన్నా చాలా తక్కువ అని భావిస్తూ ఉంటాడు. పెళ్ళయిన కొత్తల్లో భార్యతో తిరుపతి వెళ్ళి, తలనీలాలకి క్యూలో నిలబడి, తర్వాత దర్శనం చేసుకుని, కొండ కిందికి దిగిపోయాడు. రైలు టిక్కెట్టు ఆర్.ఏ.సీ. అవ్వడం వల్ల, కన్ఫర్మేషన్ కోసం కౌంటరు దగ్గరికి వెడితే, వాళ్ళు 'మీకు మధ్యబెర్త్, మీ ఆవిడకి లోయర్ బెర్త్ యిచ్చామనటం'తో భార్య గుర్తుకువచ్చి కొండమీదకి పరుగుపెట్టాడు.**

ఆయన భార్యకి అదృష్టవశాత్తూ తెల్సినవాళ్ళెవరో కనిపించి, ఆవిడని వాళ్ళు దిగిన కాటేజీకి చేర్పించి, అందులో ఉండమనటంతో, పరంధామయ్యగారికి ఆవిడ దక్కింది. లేకపోతే ఇంకో గంట చూసి, పరంధామయ్యగారికి విడాకులు యివ్వాలి అని తీసుకున్న నిర్ణయాన్ని ఆవిడ ఆచరణలో పెట్టేసేది. రాను రాను ఆయన సంగతి తెలిసి, మనిషి మంచివాడు, భేషజాలు లేనివాడవడంతోనూ, జీవితం ఒడుదుడుకులు లేకుండా సాఫీగా సాగిపోవటంతోనూ, ఆయన మతిమరుపుని అలవాటు చేసుకుంది. ఆవిడ పేరు సీత అయినప్పటికీ, పరంధామయ్యగారు ఏ పేరుతో పిలిచినా పలికేది. కూతురు పుట్టింది. మొదటినుంచి స్థితిపరులవటంతో, ఆర్థికంగా ఇబ్బందులు ఏమీ ఉండేవి కావు. అమ్మాయికి పరంధామయ్యగారు వాళ్ళ అమ్మపేరు భూదేవి అని పెడదామనుకున్నారు. కానీ ఆయన భార్య నా పేరు సీత. నా కూతురు భూదేవి ఎలా అవుతుంది. కావలిస్తే వసుంధర అని పెడదాం. 'వసూ' అని పిలుచుకోవచ్చు అని పేరు ఖాయం చేసింది. వసుంధర చిన్నప్పటినుంచి చాలా గారంగా పెరిగింది. చిన్నప్పుడు ఎవరయినా సరదాగా, పెళ్ళి చేసుకుంటావుటే అని అడిగితే, ఓ! అనేది. పెళ్ళంటే ఏమిటే అని రెట్టించి అడిగితే, పక్కింట్లో సుబ్బారావుగారు-వాళ్ళ ఆవిడలాగా, పెళ్ళంటే స్కూటర్ ఎక్కి తిరగటమే అనేది. వసుంధర వాళ్ళ అమ్మగారు మాత్రం నవ్వుకునేది. వసుంధరకి కాలేజీకెళ్ళే ఈడు వచ్చినా, పెళ్ళి నిర్వచనం మాత్రం మారలేదు. ఈ మధ్యలో చాలామంది చుట్టాలు వాళ్ళు స్కూటర్ ఎక్కమనినా, ససేమిరా రాను అనేది. స్కూటర్ అంటే మొగుడితో ఎక్కటం అనే వసుంధర నమ్మకం. వసుంధర చదువు కూడా అయిపోవచ్చింది. పరీక్షలు దగ్గరకొస్తున్నాయి. పరీక్షలు అయిపోయేక ఇంక పెళ్ళి చేసేయాలి అనుకుంది సీతమ్మగారు. పరంధామయ్యగారికి మతిమరుపుకి తోడు, క్రాస్‌వర్డ్ పజిల్స్ చేసే అలవాటు వుంది. ఏ పని ఉన్నా వదిలేసి, ముందర క్రాస్‌వర్డ్ పజిల్ పట్టుకు కూర్చుంటాడు. అంత మతిమరుపు ఉన్నా, పజిల్స్ మాత్రం బానే సాల్వ్ చేస్తాడు. పెన్ను పేపరు పట్టుకుని పజిల్‌తో కుస్తీ పడుతున్న ఆయన దగ్గరకు సీతమ్మగారు వచ్చి కూర్చుంది.

''ఏమండీ! ఈ మాఘమాసంలో అమ్మాయి పెళ్ళి చేస్తే బావుంటుంది'' అంది.

''సరే చేద్దాం. ఎవరి అమ్మాయికి?'' అన్నారు పజిల్ని ఇంకా నిశితంగా చూస్తూ.

సీతమ్మగారికి విసుగు వచ్చింది. ''ఆ పేపరు పక్కకి పెడితే, ఎవరి అమ్మాయికో చెపుతా!'' అంది కొంచెం కోపం మిళాయించి.

''నే పేపరు పక్కన పెట్టాలంటే యిది చెప్పు- మూడు అక్షరాల మాట అటునుంచి చదివినా, యిటునుంచి చదివినా ఒకటే. ఇటునుంచి అటు, అటునుంచి యిటు చూడొచ్చు. ఏమిటి'' అన్నారు.

''మీ పజిల్‌తో నా బుర్ర పాడుచేయకండి'' అంది సీతమ్మగారు.

''అది సరేలేవోయ్ కొంచెం ఆలోచించు'' అన్నారు.

''పెళ్ళి మన వసూకేనండీ. పరీక్షలు అయిపోతున్నాయి. మనకి తెలుసున్నవాళ్ళ అబ్బాయిలు ఎవరయినా ఉన్నారేమో కనుక్కోండి. ఈ ఊళ్ళోనే ఉండే కుర్రాడయితే అమ్మాయి కూడా కళ్ళ ఎదురుగా ఉంటుంది. ఈ విశాఖపట్నం ఏమీ చిన్న ఊరు కాదుకదా. మనకి నచ్చే సంబంధం కావలసిన సంబంధం తప్పకుండా దొరుకుతుంది'' అంది.

''ఆ! దొరికింది'' అన్నారు పరంధామయ్యగారు.

''ఏమిటి?'' అంది ఆశ్చర్యంగా సీతమ్మగారు. ఇంత త్వరగా భర్త సంబంధం దొరికిందనటం ఆవిడని ఆశ్చర్యంలో ముంచెత్తింది.

''కిటికి'' అన్నారు పరంధామయ్యగారు.

''కిటికీ ఏమిటీ?'' అంది సీతమ్మగారు.

''అదే అటునుంచి చదివినా మారనిది'' అన్నారు.

''మీ పజిల్స్ చూసుకోవటమేనా? నే చెప్పింది వింటారా?''

''విన్నాను కదా! ఎవరికో సంబంధం వెతకమన్నావు. వెతుకుతాను. ఎవరికో చెప్పు'' అన్నారు మళ్ళీ. సీతమ్మగారు ఇంక ఉండలేకపోయింది.

''నాకు వెతకండి'' అంది.

''నీకు పెళ్ళయిందేమో'' అన్నారు అనుమానంగా ఆమెకేసి చూస్తూ.

''నా ఖర్మ!'' అని ఆవిడ లేచి వెళ్ళిపోయింది.

'ఏమిటో! సీత ఏ విషయం గుర్తుంచుకోదు. తనకి పెళ్ళయిన విషయం కూడా మర్చిపోయిందన్నమాట. వయస్సుతోపాటు మతిమరుపు సహజం. అందరూ తనలాగా మంచి జ్ఞాపకశక్తి ఉన్నవాళ్ళు కాదుకదా! సీతకేదయినా మందిప్పించాలి' అనుకున్నారు.

★ ★ ★

వసుంధరకి పరీక్షలు అయిపోయాయి. ఆ అమ్మాయికి యిద్దరు దగ్గరి స్నేహితురాళ్ళు సుజాత, నీలిమ. ''పరీక్షలు అయ్యాయి కదా! తర్వాత ప్లాన్స్ ఏమిటి వసూ?'' అడిగింది సుజాత. ''రిజల్ట్స్ వచ్చేదాకా ఆగటం. తర్వాత పి.జి. కోర్సుకి అప్లై చెయ్యటం అంది'' వసుంధర.

''లేకపోతే గేలం వెయ్యటం. దొరికినవాణ్ణి పట్టుకుని పెళ్ళి చేసుకోవటం'' అంది నీలిమ.

''ఛీ! గేలానికి దొరికేవాళ్ళు నాకక్కర్లేదు'' అంది వసుంధర.


''మరి దేనికి దొరికేవాడు కావాలి'' అంది సుజాత.

వసుంధర తన కలల ప్రపంచాన్ని గుర్తుచేసుకుంది. పెళ్ళి నిర్వచనం, రామకృష్ణాబీచ్, స్కూటర్ వెనకాల సీటుమీద తను, ముందు భర్త, సముద్రం గాలి, అలల హోరు.. ఏదో ఆలో

చనలోకి ఆమె వెళ్ళిపోయింది. సుజాత గిల్లి వసుంధరని ఈ లోకంలోకి తీసుకువచ్చింది.

''ఎవరోయ్ బాబు నిన్ను అంత మైమరపిస్తున్నాడు'' అంది సుజాత.

''స్కూటర్ నడుపుతున్నాడు అతనే'' అంది. సుజాతకి ఎదురుగుండా స్కూటర్ నడుపుతూ, ఆయిల్ మరకల



బట్టలు కట్టుకుని వస్తున్న మెకానిక్ రాము కనిపించాడు. ''ఎవరు ఆ మెకానిక్ రామూనా? వాడికి యిదివరకే పెళ్ళయింది. వాడి పెళ్ళాం ఒప్పుకుంటుందా మరి?'' అంది సుజాత.

''రాము గురించి ఎవరన్నారు? స్కూటర్ నడుపుతున్నతను అన్నాను'' అంది వసు.

''ఇక్కడ నాకు ఎవరూ కనపట్టంలేదే'' అంది సుజాత.

''తనకి కనపడుతున్నాడేమో'' అంది నీలిమ.

''నాకూ కనపట్టంలేదే. ఏదో ఊహా చిత్రం. అంతే'' అంది వసుంధర.

''అంటే నీకు స్కూటర్ నడిపే మొగుడు కావాలి అంతేనా?'' అంది సుజాత.

''ఊ!'' అంది సిగ్గుగా వసుంధర.

''ఛీ! ఇంత సింపుల్ కోరికా. నీలాంటి అందమయిన అమ్మాయి చుట్టూ కార్లు, హెలికాప్టర్లు తిప్పే అబ్బాయిలు బోల్డుమంది క్యూ కడతారు. ఒక స్కూటర్ వాడు చాలు అని లెవెల్ దింపేశావు'' అంది సుజాత.

''ఇంక చాల్లెండి. పెళ్ళి మాటలు పెద్ద వాళ్ళు మాట్లాడతారు. మనం ఇంకో విషయం మాట్లాడుకుందాం'' అంది వసుంధర.

''అయితే మన ముగ్గురం కలిసి తిరుపతి వెడదాం. రిజల్ట్స్ వచ్చేలోపు దేవుడిని చూస్తే ఆ ప్రభావం రిజల్ట్స్ మీద తప్పకుండా ఉంటుంది'' అంది నీలిమ. సుజాత ''సరే. ఆ ఊళ్ళో మా బాబాయి ఉన్నారు. మనల్ని రైల్లోంచి దింపుకుని, దర్శనం చేయించి, మళ్ళీ రైలు ఎక్కిస్తారు'' అంది. సరే అనుకున్నారు అంతా.

★ ★ ★

**వి.సత్యసుశీల**

''వసుంధర ఫ్రెండ్స్‌తో తిరుపతి వెడుతోందండీ!'' అంది సీతమ్మగారు పరంధామయ్యతో. ఆయన తన మామూలు కార్యక్రమం, అంటే పజిల్స్‌లో ఉన్నారు. ప్రతిసారి పజిల్ పంపటం, పత్రికవాళ్ళు లాటరీ వేసి డబ్బులు ఒకళ్ళకే యివ్వటం. ఈయన పేరు మాత్రం గెలిచీ గెలవని విజేత, తగిలి (అదృష్టం) మిగిలినవారు అనే వాటిల్లో వస్తున్నారు. ఈసారి మాత్రం ఎిట్‌లిస్ట్, ఎర్లీ బర్డ్ ప్రైజ్ అయినా గెలవాలని పట్టుదలతో ఉన్నారు. ఏకబిగిన వ్రాస్తున్నారు. సీతమ్మగారి స్టేట్‌మెంట్‌కి ''ఎందుకు?'' అని ప్రశ్న వేశారు.

''తిరుపతి ఎందుకేమిటండీ? దర్శనానికి'' అంది ఆవిడ.

''ఎవరి దర్శనం?'' అన్నారు. ''ఎవరి దర్శనమో నేనే చెప్పాలా?'' అంది ఆవిడ.

''లేకపోతే నాకెలా తెలుస్తుంది? ఇదేమయినా పజిల్‌లో ప్రశ్నా?'' అన్నాడు.

ఆయన చేతిలో ఉన్న పజిల్ పుస్తకం లాగేసింది ఆవిడ. ''నేను క్రితంసారి తిరుపతి ఇరవై అయిదేళ్ళ క్రితం వెళ్ళాను. ఆరోజు మీరు రావటం గంట ఆలస్యం చేసి ఉంటే నా పరిస్థితి యిలా ఉండేది కాదు'' అంది.

''ఏం? ఇంకా అక్కడే కూర్చొని ఉండేదా

నివా?'' అన్నాడాయన.

''మీతో వాదించి నేను బి.పి. తెప్పించుకోవటం దండగ. ఇంతకీ పంపుతారా? పంపరా?'' అంది. ''ఏమిటీ?'' అన్నాడాయన- మళ్ళీ ఇంకేదో కొత్త విషయం మొదలుపెట్టినట్టు. ''అదేనండీ, వసుంధరని'' అంది. ఆయన మళ్ళీ ఇంకో ప్రశ్న వేసేలోపు గదిలోంచి బయటకి వెళ్ళిపోయింది. ఆవిడ నిర్ణయం తీసేసుకుంది. ఆయన ఆవిడ మాటని ఎప్పుడూ కాదనడు.

★ ★ ★

ముగ్గురు అమ్మాయిలు ఏసీ టూ టైర్‌లో బెర్తులు తీసుకుని కూర్చుని ఉన్నారు. ''మరి నాలుగో బెర్త్ ఎవరిదే?'' అంది నీలిమ. ''ఎవరిదో నేను చెప్పనా. మన జాతి పితది'' అంది సుజాత. ''అంటే?'' అంది వసుంధర. ''ఎవరో తెలియదు. పేరు గాంధీ అని వుంది. వయసు 26 ఏళ్ళు.''

రైలు కదలబోతూ ఉండగా గాంధీ వచ్చి రైలు ఎక్కాడు. కుర్రాడు తెల్లగా ఉన్నాడు. గుజరాతీ వాడే అయి ఉంటాడు అనుకున్నారు అందరూ. రైలు కదిలింది. కొత్త మనిషి ఉండటంతో అమ్మాయిలు మాట్లాడుకోవటం మానేశారు. అనకాపల్లి వచ్చేలోపు టి.టి.ఇ వచ్చి టిక్కెట్లు చెక్ చేశాడు. గాంధీ మాత్రం ఏదో పుస్తకంలో తలదూర్చి అందులో లీనమయిపోయి ఉన్నాడు. టి.టి.యి ''టిక్కెట్టు చూపించండి'' అన్నాడు. అతను పుస్తకంలోంచి తల ఎత్తలేదు.

''యువర్ టికెట్ ప్లీజ్'' అన్నాడు. అతను గబుక్కున తల ఎత్తి టికెట్ తీసి యిచ్చాడు. టిటియి వెళ్ళిపోయాడు. గాంధీ మళ్ళీ పుస్తకంలోకి జారుకున్నాడు. సుజాత మెల్లిగా అంది. ''తెలుగువాడు కాదులా ఉందే. టిటియి తెలుగులో అడిగితే మాట్లాడలేదు. ఇంగ్లీషులో అడిగితే చూపించాడు'' అంది.

''అనుమానం ఎందుకు? అడిగేస్తే పోలే'' అంది నీలిమ.

వసుంధర మాత్రం ''మనకి ఎందుకు అతను ఎవరయితే. మన గోల మనది'' అంది.

ఈ సంభాషణ అంతా వినపడుతున్నా గాంధీ ఏమీ మాట్లాడలేదు. రైల్లో ఎక్కగానే వసుంధర రూపం అతన్ని ఆకట్టుకుంది. వసుంధర గురించి చెప్పాలంటే, ఆమెది మిరుమిట్లు గొలిపే అందం కాదు. చక్కని రంగు. తీర్చిదిద్దినట్టు ఉండే ముఖం. నాజూకైన శరీరం.

ముఖ్యంగా ఆ అమ్మాయి కళ్ళు, సున్నితంగా ఉండే చెంపలు- మనుషుల్ని కట్టిపడేస్తాయి. ఆ అందం మర్చిపోలేనిది. కళ్ళ ముందు కదలాడుతూ నిద్రపోయే ముందు మనిషిని కలల సామ్రాజ్యంలో విహరించేలా చేసేది. పుస్తకం చాటున ముఖం పెట్టుకోపోతే, ఈ అమ్మాయిని చూడకుండా ఉండటం కష్టం అనుకున్నాడు గాంధీ.

ఇంతలో సుజాత ''ఏమండీ! ఆ పుస్తకం యిలా యిస్తారా?'' అని అడిగింది ఇండియా టుడేని చూపిస్తూ. గాంధీ ఏమీ మాట్లాడలేదు- చూద్దాం ఏం జరుగుతుందో అని. రెండు నిమిషాల తర్వాత సుజాత కన్ఫర్మ్ చేసేసింది. ఇతనికి తెలుగురాదు. మనం శుభ్రంగా మాట్లాడుకోవచ్చు అని. గాంధీకి కూడా సరదాగానే ఉంది. వీళ్ళు ఏం మాట్లాడుకుంటారో విందామని. అప్పుడు సుజాత ఇంగ్లీషులో అడిగింది ''ఎక్స్‌క్యూజ్‌మీ ఆ బుక్ యిస్తారా?'' అని. అతను వెంటనే యిచ్చాడు. ఇంక సంభాషణ అంతా ఇంగ్లీషులో నడిచింది. అతను సింగపూర్‌లో ఐ.టి. ఇంజనీరు అనీ, విశాఖపట్నంలో బ్రాంచి ఓపెన్ చేసి, ఇన్‌ఛార్జ్‌గా ఉండటానికని వచ్చానని చెప్పాడు. ముందు తిరుపతి వెళ్ళి వస్తే మంచిదంటే బయలుదేరాడుట. ఈలోపు వసుంధర ''నీకెందుకే ఆయన సంగతులు. నువ్వేమయినా పెళ్ళి సంబంధం వెతుకుతావా?'' అంది.

''నీకేం తెలుసే! ఇదంతా జనరల్ నాలెడ్జ్. ఈయన ద్వారా సింగపూర్‌లో లేటెస్ట్ ఫ్యాషన్‌ల గురించి అంతా తెలుసుకోవాలి. నువ్వూరుకో'' అంది.

''అతనేదో నెమ్మదస్తుడులా ఉన్నాడు. ఎందుకు. అతని దారిని వదిలెయ్యి'' అంది వసుంధర.

''నీకెందుకమ్మాయ్ అంత కోపం? నీ జాంపండు నేనేమయినా కోసుకుంటున్నానా?'' అంది సుజాత.

''నా జాంపండు ఏమిటి? పిచ్చి మాటలు మాట్లాడకు'' అంది వసుంధర.

''ఇప్పుడే తేల్చేస్తాను ఉండు. నీ జాంపండు అవునో కాదో'' అంది సుజాత.

''సారీ గాంధీగారు! మిమ్మల్ని డిస్టర్బ్ చేస్తున్నాను. నాకు సింగపూర్ అంటే చాలా యిష్టం. 'జీవన్ మే ఏక్ బార్ ఆనా సింగపూర్' అనే పాట చాలాసార్లు విన్నాను. వింటూ ఉంటాను. సింగపూర్ గురించి కొన్ని విషయాలు చెబుతారా?'' అంది సుజాత ఇంగ్లీషులో.

''ఓ దాందేముంది అడగండి'' అన్నాడు గాంధీ.

''సింగపూర్లో ఎక్కువమంది కార్లో తిరుగుతారా, స్కూటర్ల మీద తిరుగుతారా?'' అంది.

''కార్లు ఉంటాయి. చాలామంది జనరల్ ట్రాన్స్‌పోర్ట్‌ని వాడతారు. ఎందుకంటే ట్రాఫిక్ కంజెషన్ తగ్గిం

## గ్లామర్‌తో గెలుస్తుందా?

**కన్నడం, తమిళంలలో హిట్ అయిన చిత్రాల్ని తెలుగులోకి రిమేక్ చేయడం, ఆ చిత్రాలు హిట్ అయితే వాటిని మళ్లీ బాలీవుడ్‌లోకి రిమేక్ చేయడం ఈమధ్య ఎక్కువైపోయింది. తెలుగులో హిట్ అయిన రిమేక్ చిత్రం 'ఇడియట్' ఇప్పుడు హిందీలో నిర్మితమవుతున్న సంగతి విదితమే. అందాలతార సెలీనా జైట్లీ హీరోయిన్‌గా జాయేద్‌ఖాన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ త్వరలో పూర్తికానుంది. దీపక్ శివదాసానీ దర్శకుడిగా, ఎ.పూర్ణచందర్‌రావు నిర్మాణ సారధ్యంలో లక్ష్మీ ప్రొడక్షన్స్ పతాకంపై ఈ చిత్రాన్ని శరవేగంగా నిర్మిస్తున్నారు. తెలుగులోలాగే ఈ చిత్రం బాలీవుడ్‌లో హిట్ అయితే అవకాశాలు వస్తాయని ఆశిస్తోంది సెలీనాజైట్లీ.**



చడానికి, పెట్రోలు వాడకం కంట్రోలు చెయ్యడానికి, మళ్ళీ పొల్యూషన్ తగ్గించడం కోసం. అక్కడ ప్రజల తలసరి ఆదాయం ఎక్కువ. అందరూ కార్లు కొనుక్కోగలరు. అక్కడ ఉన్న ఇండియన్సు కూడా చాలామంది కార్లు ఉన్న వాళ్ళే. నాకు కూడా కారు వుంది'' అన్నాడు.

''ట్రాఫిక్‌ని దృష్టిలో ఉంచుకుని మీరు స్కూటర్ కొనుక్కోవచ్చుగా'' అంది సుజాత.

''బాబోయ్! నాకు స్కూటరంటే భయం. కాలేజీ రోజుల్లో స్కూటర్ నేర్చుకుంటూంటే లైసెన్స్ లేదని పోలీసు ఆపమన్నాడు. ఆ కంగారులో బ్రేక్ నొక్కబోయి ఆక్సిలేటరు తిప్పాను. స్కూటరు అడ్డంగా వెళ్ళి ఆవును గుద్దుకోబోయి ఆగింది. ఆ తర్వాత మళ్ళీ స్కూటరు ముట్టుకోలేదు'' అన్నాడు.

అప్పుడు అంది సుజాత వసుంధరతో ''ఇతను నీ కలల రాజకుమారుడు కాదు. నువ్వు నోరు మూసుకు కూర్చో. మేము జనరల్ నాలెడ్జి పెంచుకుంటాం'' అంది. వసుంధర అప్పుడు చూసింది గాంధీని పరీక్షగా. అతను తన వంకే చూస్తున్నాడు. గబుక్కున కళ్ళు దాచుకుంది. 'అబ్బాయి చక్కగా ఉన్నాడు. సింగపూర్‌లో ఉండి చదువుకుని బుద్ధిమంతుడిలా ఉన్నాడు. కానీ పేరే గుజరాతీది. ఖరీదయిన బట్టలు, వాచీ అన్నీ అతని అంతస్థుని సూచిస్తున్నాయి. ఇలాంటి తెలుగబ్బాయిని స్కూటరు రాకపోయినా చేసుకోవచ్చు అనుకుంది. ఛీ! యిలా ఆలోచిస్తున్నాను ఏమిటీ' అనుకుంది. అలా అనుకోగానే బుగ్గలు ఎర్రగా అయ్యాయి. ఇదంతా గాంధీకి తెలియదు. తను ఆ అమ్మాయిని చూడటం వలన సిగ్గుపడి బుగ్గలు ఎర్రగా అయ్యాయని అనుకున్నాడు. వెంటనే ఎంత తప్పు చేస్తున్నాను అనుకుని తల తిప్పి కిటికీ వైపు చూస్తూ కూర్చున్నాడు.

ఇంతలో సుజాత ''మా ఫుడ్ టేస్ట్ చెయ్యండి'' అంటూ రెండుమూడు పదార్థాలు ప్లేటులో వేసి యిచ్చింది.

''నేను మీకు శ్రమ యిస్తున్నాను'' అన్నాడు గాంధీ.

''శ్రమపడిందంతా మా వసు'' అంది నీలిమ.

''అంతే'' అన్నాడు. ''ఓహో! పరిచయం చేసుకోలేదు కదా! నా పేరు నీలిమ. ఇది సుజాత. ఇది మా వంటలక్క వసుంధర. అందరం గ్రాడ్యుయేషన్ కంప్లీట్ చేశాం. పి.జి. చెయ్యాలి. ప్రస్తుతం తిరుపతి ప్రయాణం''

గాంధీ కూడా తనని పరిచయం చేసుకున్నాడు.

''మా నాన్నగారు ఇంజనీరు. నా చిన్నప్పుడే సింగపూర్ వెళ్ళి అక్కడ సెటిల్ అయిపోవటం వల్ల నా చదువు, ఉద్యోగం అక్కడే. కానీ విశాఖపట్నంలో ఆఫీసు పెట్టాలని మా కంపెనీ డిసైడ్ చెయ్యటం వల్ల నన్ను యిక్కడికి పంపారు. నాకు యిక్కడ సెటిల్ అవ్వాలని ఉంది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్‌లో అందమయిన బీచ్ ఉన్న ప్రదేశం ఇది'' అన్నాడు. ఇంక తర్వాత కబుర్లు సాగలేదు. అందరూ నిద్రపోయారు. సుజాత బాబాయ్ తిరుపతిలో రిసీవ్ చేసుకున్నాడు. గాంధీ కూడా గుడ్‌బై చెప్పి రైలు దిగిపోయాడు. వసుంధర రూపం మాత్రం అతన్ని మిగతా ప్రపంచం అంతా మర్చిపోయేలా చేసింది. గాంధీ కొండమీదికి వెళ్ళి కోరుకున్న కోరికల్లా వసుంధర మళ్ళీ కనిపించాలని. లాల్చీ, పైజమాలతో విశ్రాంతిగా ఉంటుందని దర్శనం తర్వాత పాపనాశనంకి నడిచి బయలుదేరాడు. కొండలు, చెట్లతో చాలా ఆహ్లాదంగా ఉంది. ''నిన్న కనిపించింది'' అంటూ పాట పాడుకున్నాడు. ఎవరో వెనకగా వస్తున్న అలికిడి అయితే తిరిగి చూశాడు. ఆ అమ్మాయిలు ముగ్గురూ కనిపించారు. ''ఏమిటి ఏదో తెలుగుపాట పాడుతున్నారు'' అంది తెలుగులో సుజాత. ''నాకు తెలుగు వచ్చండీ. మా తాతగారి చుట్టాలు అంతా విశాఖపట్నం వాళ్ళే. నాకు పాత పాటలు చాలా వచ్చు'' అన్నాడు.

అంతే. ముగ్గురు ఒక్కసారిగా, ఆ! అని నోరు తెరిచారు. ''మరి నిన్న మీరు చెప్పలేదే'' అని అడిగింది. ''మీరు ఇంగ్లీషులో అడిగారని నేను యింగ్లీషులో చెప్పాను. డోంట్ వర్రీ. ఉయార్ గుడ్ ఫ్రెండ్స్'' అన్నాడు.

వసుంధర ''మావాళ్ళ మాటలు పట్టించుకోకండి'' అంది.

''నాకసలు ఏం మాట్లాడాలో వినపడలేదు'' అన్నాడు. నిజంగా కూడా అతని టైము అంతా వసుంధర అందాన్ని మనసులో ఎలా నిలుపుకోవాలన్న ఆలోచనలతోనే సతమతమయింది. తిరుపతి ప్రయాణంతో తన జన్మ ధన్యమయింది అనుకున్నాడు. ఎవరి దారిన వాళ్ళు విశాఖపట్నం చేరుకున్నారు.

★ ★ ★

ముగ్గురమ్మాయిలు పదిరోజుల తర్వాత కలిశారు. ఇవాళ మన రిజల్ట్స్ అంది వసుంధర.

''ఈ రిజల్ట్స్ సరే. ఇంకో సంగతి. ఇవాళ వసుకి పెళ్ళిచూపులు'' అంది సుజాత.

''నీకెలా తెలుసు?'' అంది నీలిమ.

''కాదేమో చెప్పమను చూద్దాం''



## ఆత్మవిశ్వాసం

శరీరంలో కలిగే మార్పులు, పరిసరాల ప్రభావం కారణంగా వ్యక్తుల్లో టెన్షన్లు, అనవసర భయాలు, ఆందోళన కలుగుతుంటాయి. మొన్నామధ్య ఆత్మహత్యా యత్నానికి పాల్పడి వార్తల్లోకి వచ్చిన అందాలతార గజాలా తాను ఐరన్‌లేడీనంటోంది. ఏమైందో ఏమో తెలియదు గానీ కొన్ని కారణాల వల్ల జీవితంపై విరక్తి ఏర్పడిన ఈ తార హఠాత్తుగా తన వ్యక్తిత్వాన్ని మార్చేసుకుంది. పరిస్థితుల్ని ఎదిరిస్తే ఇక తిరుగే ఉండదు అని చెప్పే గజాలాకి ఇండస్ట్రీలోకొచ్చినప్పటినించీ రెగ్యులర్‌గా అవకాశాలు వస్తూనే ఉన్నాయి. అయితే గ్లామరస్ పాత్రలంటేనే ఇష్టమంటున్న గజాలా సంప్రదాయ దుస్తుల్లో కూడా తాను అందంగా ఉంటానంటూ ఆత్మవిశ్వాసంతో చెబుతోంది.

అంది సుజాత- వసుంధర వంక చూస్తూ.

వసుంధర మెల్లిగా చెప్పింది. ''నిజమే. అతను మా నాన్నగారికి దూరపుబంధువు. ఇవాళ వస్తామన్నారు'' అంది.

''అందుకా అమ్మాయిగారు అలా మెరిసిపోతున్నారు'' అంది నీలిమ.

''సరేలే ముందు పరీక్ష రిజల్ట్స్ చూడు'' అంది వసు.

## డిఫరెంట్ పాత్ర

**అవుట్ ఆఫ్ కంట్రోల్ చిత్రంలో పాత్రలు తమకి నచ్చలేదంటూ కరీనాకపూర్, ఇషా డియోల్‌లు కాదన్న పాత్రల్ని చేయడానికి సై అంది హృషితాభట్. 'ఈ సినిమా చాలా డిఫరెంట్ సబ్జెక్ట్‌తో తయారవుతోంది. కమర్షియల్‌గా హిట్ అయ్యే ఎంటర్‌టైన్‌మెంట్ చిత్రమిది. వాసు భగ్నానీ తీస్తున్న ఈ చిత్రం నా కెరీర్‌కి తోడ్పడుతుందని భావించే ఈ నిర్ణయం తీసుకున్నాను అంటూనే కరీనా, ఇషాలు ఈ ఆఫర్‌ను ఎందుకు తిరస్కరించారో తనకి తెలియదంటోంది.**

''అవి రాలేదు, కంప్యూటర్ ప్రాబ్లెమట. రేపు వస్తాయిట'' అంది నీలిమ.

ఇంతలో వసుంధర వాళ్ళ అమ్మ వచ్చి ''అబ్బాయి యివాళ రాడుట. ఏదో దెబ్బ తగిలిందిట. అపశకునం అని పెద్దవాళ్ళు రేపు చూస్తామన్నారుట'' అంది.

''అయితే ఈ రిజల్ట్స్ కూడా రేపే'' అంది సుజాత.

అమ్మాయిలు ఇద్దరూ వాళ్ళ యిళ్ళకు వెళ్ళిపోయారు. ఇంతలో ఒక కారు వచ్చి యింటిముందు ఆగింది. ఇద్దరు పెద్దవాళ్ళు, ఒక అబ్బాయి, ఒక చిన్న పాప కారులోంచి దిగారు. అబ్బాయి చెయ్యికి కట్టు ఉంది. పరంధామయ్యగారు వాళ్ళని చూసి, ''డాక్టరుగారిల్లు అవతలదండీ అటు వెళ్ళండి'' అన్నాడు. ''ఒరేయ్! పరంధామా మేము మీ యింటికే'' అన్నాడాయన. ''మరి నాకు వైద్యం చెయ్యడం రాదే'' అన్నాడు. ఇంతలో సీతమ్మగారు వచ్చారు.

''ఆయన మీ బాబాయిగారండీ. మీరు లోపలికి రండి'' అంటూ దారి తీసింది.

ఆ పెద్దాయన ''వీడి మతిమరపునకు నువ్వు కాబట్టి వేగుతున్నావమ్మా'' అంటూ లోపలికి నడిచాడు.

ఆయనే మళ్ళీ ''నేను యిందాకా మళ్ళీ ఫోను చేశానమ్మా వస్తామని. వీడు నీకు చెప్పలేదా? అయినా వీడికి చెప్పటం తప్పునాది'' అన్నాడు. ''అబ్బాయి రేపు ఎక్కడికో వెళ్ళాలిట. వాడు రావటం లేటు అవుతుంది. ఈలోపు అమ్మాయిని చూస్తే వాడి అమ్మా నాన్న వచ్చాక మీరు మళ్ళీ మాట్లాడుకోవచ్చు'' అన్నాడాయన.

''అబ్బాయి చేతికి ఆ కట్టు ఏమిటండీ అంది'' సీతమ్మగారు.

ఇవన్నీ లోపల గదిలోంచి వసుంధర వింటోంది. ఆయన ఏం చెప్పాడో ఆమెకి వినపడటం లేదు. ఆయన ''అబ్బాయి ఫ్రెండ్‌కి స్కూటర్ అంటే యిష్టంటండీ.

ఆ ఫ్రెండ్ కోసం వీడు స్కూటరు కొని వారం రోజుల నుంచి ఊరి చివరికి వెళ్ళి నేర్చుకుంటున్నాడు.




నిన్న స్లిప్ అయి పడ్డాడు. చెయ్యి బెణికింది అంతే'' అన్నాడు.

''అమ్మాయిని పిలవండి. ఏరా బాబీ సరేనా'' అన్నాడు. ''మీ యిష్టం'' అన్నాడు అబ్బాయి. సీతమ్మగారు లోపలికి వెళ్ళి ''పదమ్మా వాళ్ళు నిన్ను చూస్తారట'' అంది.

వసుంధర చేతిలో ట్రే తీసుకుని నాలుగు కూల్ డ్రింక్స్ అందరికీ యిచ్చింది. అబ్బాయిని మాత్రం చూడలేదు సిగ్గు వలన.

''కూర్చో అమ్మా'' అంది వాళ్ళతో వచ్చినావిడ. ''ఇలా హడావిడి చేసాం. ఏం అనుకోకు'' అంది.

''ఫర్వాలేదండి'' అని కూర్చుంది.

''బాబీ ఏమయినా అడగరా?'' అంది ఆవిడ.

''మీ పేరేమిటండీ?'' అన్నాడు.

గొంతు చిరపరిచితమయినదిగా అనిపించి, వసుంధర కళ్ళెత్తి గబుక్కున చూసింది.

గాంధీ కళ్ళు నవ్వుతూ కనిపించాయి. వసుంధర మొహంలోకి వెచ్చని ఆవిరి వచ్చినట్లయింది. పేరు చెప్పలేక పెదాలు వణికాయి.

తర్వాత ఏం జరిగిందో వసుంధరకి గుర్తులేదు. గాంధీ ''వెళ్ళొస్తాం'' అనడం వినిపించింది.

★ ★ ★

పరంధామయ్యగారు, సీతమ్మగారు బీచ్‌లో కూర్చున్నారు. మాటల మధ్యలో-

''ఏవోయ్ ఆ స్కూటర్ మీద మన అమ్మాయిలా ఉంది. ఆ నడుపుతున్నదెవరూ?'' అన్నాడు.

''అదేమిటండీ వాళ్ళిద్దరికీ పెళ్ళయి వారం రోజులయింది. ఇంకా అతనెవరో తెలియదా?'' అంది.

''నాకు గుర్తులేక కాదు, నిన్ను టెస్ట్ చేద్దామని'' అన్నాడాయన తెలివిగా.

స్కూటరు మీద వసుంధర ''ఎందుకండీ నాకోసం మీరు యింత కష్టపడ్డారు. మీలాంటి వారికి స్కూటర్ రాకపోయినా ఫర్వాలేదు అనుకున్నాను'' అంది వసుంధర.

''ఇలాంటి దేవత కరుణించాలంటే ఆ మాత్రం మొక్కుబడి చెల్లించాలి తప్పదు'' అన్నాడు.

వసుంధర జడలోంచి మల్లెపూల గాలి గాంధీని మత్తెక్కిస్తోంది. వసుంధర మనస్సు ఉరకలు వేస్తున్నట్లుగా స్కూటర్ ముందుకు మెత్తగా జారిపోతోంది.

✤